కథ

# పిడికెడు మెతుకులు

సుంకోజి దేవేంద్రాచారి

దయగల మారాజులు...!
ఇంటిముందుకొచ్చినోళ్లకు ఒగపూటన్నం పెట్టరు...
ఒగ రూపాయి దుడ్డీరు... బతికే దోవ చూపీరు...
నీతులు మాత్రం బో చెప్తారు...!

ఏమన్నేవు సోమీ... కండ్లు కాళ్లు బాగుండాయి..., కరెంటు పట్టుకోని సచ్చే బదులు ఏదన్నా పని చేసుకోని బతకచ్చు గదా అంటాం డాడా?

అంటే నేను ఏ పనీ చేయని సోంబేరిననుకున్నావా బాబూ... సచ్చేదాని బదులు ఏదన్నా పని చేసుకోని బతక్కోవాల్నా.

వొయసులో నాకన్నా చిన్నోడివిగా వుంటాడు. కష్టం సుఖం ఇలువ నీకంటే నాకే బాగా తెలుసు. ముసిలి ముండాకొడుకు.. ఈనికేం తెలుసులే అనుకుంటావేమో.. తెలిస్తే ఇట్లెందుకు చేస్తాండావు అంటావేమో... దయగల మారాజువు ఇంటానంటే చెప్తా... ఇది మామూలు కత కాదు... నిప్పుల్లాంటి కత... ఇని తట్టుకుంటానంటే చెప్తా...

అయితే ఇది ఒగ మాటతో అయ్యే కత కాదు. ఒగరోజు కత కాదు. నా ఒగని కత కాదు... నాయట్లా ఓల్లయి చాలామంది కత... చెప్తాను.

నేనెవుర్నో తెలుసా... చెంచునాయున్ని... మాది ఈడికి పరమట ఉండాదే ఉస్తికాయలపెంట, ఆ ఊరు మాది. వచ్చే దీపావళికి నాకు అరవైయేండ్లయితాది.

మా వూరు చుట్టూరా కొండలుండాయి. చెరువులుండాయి. పచ్చటి చెట్లుండే అడివుండాది. నేను పుట్టకముందే మాకు నూరు గొడ్లుండె. యాభై ఎకరాల చేనుండె. పదెకరాల మడుండె. నేనా యింట్లో పెద్దోన్ని. సామెతుంది కదా... ఇంట్లో పెద్ద కొడుకుగా పుట్టేదానికన్నా సాకలోనింట్లో గాడిదగా పుట్టేది మేలని. అట్లనే అయింది నా బతుకు...

ఇంట్లో పాలు పెరుగు నెయ్యి ఎంత కావాలంటే అంత... మీ యట్లా వూర్ల నుంచి మా వూర్లకు చుట్టాలొస్తే వోళ్లందరికీ మా అమ్మ నెయ్యి యిచ్చంపతాండె. మా వూర్లో ఐదో తరగతి దాంకా ఈదిబళ్లో సదువుకున్నే. పై చదువులు కావాలంటే సుండుపల్లెకో, రాయచోటికో పోవాల. లేదంటే పీలేటికి పోవాల. పీలేటికి పోవాలంటే ఇరవై మైళ్లు నడుసుకోని పోవాల. అయినా సదివి ఏం జేయాల? ఎంత సదివినా సేద్యం చేసుకోవాల్సిందే కదా.


మేం అన్నదమ్ములం ముగ్గురం. అరవై ఎకరాల సేద్దిం చేసుకుంటే చాలదా? సుఖంగా బతుక్కోవచ్చు. అందుకని మా నాయన నన్ను ఇంగ చదువు చాల్లే, సేద్దిం చేసుకోరా అనె. నాగ్గూడా సేద్దిం పనులంటే బో కుశాలగా ఉండె. పది మందికి అన్నం పెట్టేది మేమే కదా అని పొగరుగా ఉండె... దైర్నంగా ఉండె.

పద్దన్నే నిద్ర లేస్తానే చేన్లకాడికి పొయ్యొచ్చేటోన్ని. వస్తా వస్తా యేపపుల్ల ఇంచుకొనేటోన్ని. పండ్లు తోముకుంటా ఇంటికి వచ్చేలకు అమ్మ నీళ్లు కాంచింటింది. సలసలమని మసల కాగిన నీళ్లు పోసుకుంటా. అమ్మ సంగటి పెట్టి గడ్డ పెరుగేస్తాది. అది తిన్నేంక కొడవలి తీసుకోని సేద్దింకాడికి పోతా. గొడ్ల మేపేదానికి మనిసున్నేడు. సేద్దింకాడ ఏ పనుంటే ఆ పని చేస్తాంటి. చణం తీరిగ్గా వుండేటోన్ని కాదు. పని లేకుండా ఉంటే పిచ్చెక్కిపొయ్యేది. ఎండాకాలం వానలు కురసవు కదా? వానలు కురసకపోతే పంటలు పండవు కదా? అందుకని అప్పుడు నేస్తులతో కలిసి ఆట్లాడేది, పాటలు పాడేది, కతలు చెప్పుకునేది... బలే బాగుండెలే.

మాకు యాబయి ఎకరాల చేనుండె అన్నే కదా... చేన్లో చెనిగ్గింజలు ఏస్తాంటిమి. కందులు, అల్సందలు, అనుములు, పెసులు, ఉలవలు, ఆందాలు ఏస్తాంటిమి. సద్దలు గూడా ఏస్తాన్నేము. చేన్లోనే బెండకాయలు, బీరకాయలు, మిరపకాయలు, మటిక్కాయలు ఏస్తాంటిమి.

మాకు రెండు కీనీర్ల బాయిలున్నేయి. వోటి కింద పదెకరాల మడి సాగయితాండె. దాంట్లో వడ్లగింజలు, రాగులు, ఎర్రగడ్డలు, ఇంగా కూరగాయలు పంట పెడతాంటిమి. వోటికి కపిల తోలతాంటిమి.

బాయిలో నీళ్లుండాలే గానీ...,
ఇంట్లో బక్కెన ఉంటాది...
గాట్లో ఎద్దులుంటాయి..



వోటిని తోలేదానికి ఎట్లా మనసలం ఉంటాం... ఇంగ పంటలెందుకు పండవు?

ఇత్తనం గింజలు, ఎడువులు ఎట్ల చేస్తాంటిరి అని అడగతావు? అంతేకదా?

అదీ చెప్తా...

ఎండాకాలం వచ్చిందంటే చెరువులు ఎండిపోతాయి కదా... వోటి అడుగున మట్టి, ఎద్దల బండ్లల్లో ఏసుకోనొచ్చి చేన్లలో తోలతాంటిమి. ఇంగా గొడ్లుండాయి కదా. వోటి పేడంతా దిబ్బలో ఏసింటాం. ఈ ఎరువును గూడా చేన్లల్లో తోలతాంటిమి. పంటలకు అంతకుమించిన ఎరువులేడుంటాయి చెప్పు?

ఇంగ ఇత్తనం గింజలంటావా? అంతుకుముందు పంటలో పండింటాయి కదా. వోటిల్లోంచి మేలిత్తనాలను తీసి ఎత్తిపెట్టుకుంటాం. తొలి ముంగార్ల వానలు పడతానే వోటిని తీసి నారు పోస్తాం. అయ్యన్నీ మేలిత్తనాలు కదా. బాగా మొల్లకెత్తతాయి. ఆ నారు నాటినామంటే బాగా పెరుగుతాయి. వోటికి రోగాలు కూడా రావు. మంచి పంట వొస్తాది.



ఎలిపంటలకయితే గొడ్ల ఎరువే సరిపోతాది. అదే వడ్లు పండించాలంటే ఎట్ల? అంటావేమో? దానికీ ఉపాయముండాది. గెనాలమింద చెట్లుంటాయి. లేదంటే చుట్టూ అడివే కదా... పచ్చుడి చెట్లే కదా... వోటిల్లోంచి పచ్చాకు కొట్టి మోపులు కట్టి ఎద్దల బండ్లో ఏస్తాం. మడికాడికి తోలుకోనొస్తాం. వోటిని మడికయ్యల్లో ఏసి మట్టిలో దిగబడి పొయ్యేటిగా తొక్కతాం. ఆ ఆకులన్నీ కుళ్లిపోతాయి. అది ఎంత మంచి ఎరువో తెలుసా?!

చూసినావాప్పా మా సేద్దిం ఎట్లున్నిందో...

యాడన్నా పైసా దుడ్డు కర్చయ్యిందా?

యిత్తనం గింజలు, ఎరువులు సరే..., వోటినంతా నాటాలంటే, కలుపు తీయాలంటే, కోతలు కొయ్యాలంటే మనుసులు కావద్దా అంటావేమో...! మనుసులు కావాల. అయితే వోళ్లలో చాలామంది చేసిన కూలీకి దుడ్డుకు బదులు గింజలు తీసుకునేటోళ్లు... వోళ్లకు మాత్రం దుడ్డుతో పనేముండాది చెప్పు... ఎప్పుడన్నా గుడ్డా గుసురు కావాలన్నెప్పుడు, ఏదైనా కార్యాలుండాయి అన్నెప్పుడే కదా దుడ్డవసరమయ్యేది!

అసలు మాకెవురికన్నా దుడ్డుతో పనేముండాది? మేం ఏం కొంటాము... వడ్లు పండె, సద్దలు పండె, రాగులు పండె... వోటిల్లోకి కూరలు కావాలంటే..., కందులు, ఉలవలు, అల్సందలు, పెసులు, అనుములు, చెనిక్కాయలు పండె... ఇంగా కాయగూరలన్నీ పండిస్తాంటిమి? చింతచెట్లు ఇరవై-ఉన్నేయి. ఊరందరికీ మా చెట్లనించి రాలిన చింతకాయలే సరిపోతాండె.

మేం కొంటాన్నింది సంగట్లోకి, కూరల్లోకి ఉప్పు మాత్రమే. తక్కినోటియన్నీ కొనే అవసరం ఏముండాది?

చమురెట్ల చేస్తాంటిరి అంటావేమో...?

చెనిగ్గింజలు ఆడిస్తాంటిమి. ఇంట్లో కూరలకు తిరగమోతకు అయ్యే, దీగూట్లో దీవం పెట్టేదానికీ అయ్యే. తలకు నూనె గూడా కొనే అవసరం లేదు గదా. ఆందాలు పండతాండె. వోటిని గానిక్కేస్తే నూనొస్తాది. దాన్ని కాంచి పెట్టుకున్నేమంటే సమచ్చురమయినా గుమాళిస్తా ఉంటాది.

పండించినోటిని సంతల్లో అమ్ముకోనొస్తాంటిమి. ఆ దుడ్డుతో గుడ్డా గుసురూ కొంటాంటిమి! రోజులు పచ్చపచ్చగా చల్లచల్లగా ఉంటాన్నేయి.

మనిసికెంత కావాలప్పా..., నువ్వే చెప్పు? పూటకు పిడికెడు మెతుకులు, మానం కాపాడుకోడానికి జానడు గుడ్డ, సస్తే పూడ్సి పెట్టే దానికి ఆరడుగుల నేల...! ఇంతే కదా... మా చిన్నప్పుడు కూడా ఇంతే ఆలోచించేటోళ్లు... చానామందికి ఇంతకుమించి ఆలోచన్లుండేటియి కాదు.

ఇప్పు మాదిర్తో అప్పుడు కరెంటు లేదుకదా... కరెంటుంటే కదా, ఫేన్లు, టీవీలు, మోటార్లు, జనరేటర్లు అవ సరం అయితాయి!

ఎండాకాలం ఇంటి ముందర నులకమంచం ఏసుకోని పొనుకున్నేమంటే అంతకన్నా సొర్గముంటాదా... ఎంత చల్లగా వస్తాంటాది గాలి,.. చలికాలం సుట్టింట్లో పొనుకున్నేమంటే ఎంత ఎచ్చగా ఉంటాన్నేది.

ఈడికొచ్చినాంక ఊపిరాడక ఉక్కిరిబిక్కిరి అయితాండా... తాగదామంటే గుక్కెడు నీళ్లిచ్చేటోళ్లు లేరు... మంచి గాలి లేదు... పొడుకుంటే బుర్రుబుర్రుమనే శబ్దాలు...

అయితే అంత మంచూరిని వదులుకోని ఈడికి ఎందుకొచ్చినావు అంటావేమో!?

**పండించినోటిని సంతల్లో అమ్ముకోనొస్తాంటిమి. ఆ దుడ్డుతో గుడ్డా గుసురూ కొంటాంటిమి! రోజులు పచ్చపచ్చగా చల్లచల్లగా ఉంటాన్నేయి. మనిసికెంత కావాలప్పా..., నువ్వే చెప్పు? పూటకు పిడికెడు మెతుకులు, మానం కాపాడుకోడానికి జానడు గుడ్డ, సస్తే పూడ్సి పెట్టే దానికి ఆరడుగుల నేల...! ఇంతే కదా...**

అదీ చెప్తా... దీని ఎనకాల గూడా చాలా కతుండాది...

మేం ముగ్గురం అన్నదమ్ములం అన్నే కదా... మా చిన్న తమ్ముడు సదువుకున్నోడు. అంటే పట్నంబోయి సదువుకున్నేడు. వోనికి ఉజ్జోగం వచ్చింది. వోని బార్యగూడా సదువుకొనిందే. నాజూకయిన బిడ్డ... సేద్దిం పనులు రావుగానీ, ఇంటిపనులూ, వంటపనులూ బాగా చేస్తాది. నాజూకయిన బిడ్డ గదా.. పల్లెకొంపల్లో ఉండలేనని. సరే వోళ్లిద్దురూ పట్నం పాయిరి.

మా నాయన బతికుండంగానే ఆస్తంతా మూడు బాగాలు చేసేసినాడు. మా బాగానికొచ్చినోటిల్లో మేమే దగ్గిరుండి సేద్యం పనులు చేసుకుంటాం. మా తమ్ముని బాగానికొచ్చినోటియి ఎవరు చేస్తారు? ఎట్ల చేస్తారు? అబ్బుటికే మా వూరికి ఇట్ల పీలేట్నించీ అట్ల సుండు పల్లెనుంచీ బస్సులు పన్నేయి. బస్సుల్లో పండించినోటియి ఏసక పోయి అమ్ముకోనురావడం మొదులుపెట్టినారు.

నాలుగు రూకలు కండ్లజూడ్డం మొదులు పెట్టినాంక..., కూలోల్లకు రైతులకు మద్దెన దుడ్డు యవ్వారాలే నడిసినాయి!

తొలిముంగార్ల వానలు పన్నేయి. చేన్లన్నీ దుక్కులు చేసుకోవాల కదా... అందురూ ఆ పనే చేస్తాండారు. మొబ్బుతోనే ఎద్దల తోలుకోని మడక భుజాన ఏసుకోని చేన్లకాడికి పోతే, తిరుక్కోని వచ్చేది సందేలకే. సందేల సేద్యంకాన్నించి వచ్చి ఉడుకుడుకు నీళ్లు పోసుకోని, అంత తిని పడుకుంటే మళ్లా మెలకవొచ్చేది తెల్లారుజాముకే.

ఒగరోజు పద్దన్నే మా చిన్నోడు పీలేట్నించీ టాక్టరు ఏసుకోనొచ్చినాడు. వోని బాగానికొచ్చిన చేనంతా ఒగటే రోజు దున్నించేసినాడు.

మేమంతా నిచ్చలకపోయినాం. వోన్ని జూసి గొడ్లు లేనోళ్లు గూడా టాక్టరుతోనే దున్నించుకున్నేరు. దున్నకాలయినాంక చెనిగ్గింజలేస్తాం కదా... ఎరువులు కావాల కదా... మా వోడు పట్నంనించే సంచుల్లో ఎరువులు ఏసుకోనొచ్చినాడు. ఆ ఎరువులేస్తే ఏం పండతాయిలే అనుకున్నేం. అయితే, మాకన్నా నాలుగ్గింజలు వోనికే ఎక్కువ పండి నాయి! అట్ల మొదలయింది సోమీ, టాక్టరుతో మా సంబంధం. టాక్టరుతో గంటలో అయిపోయే పనికి సమచ్చరం పొడుక్కూ గొడ్లను మేపేది దేనికి...? దండగ కదా అనుకున్నేరు చానామంది.

గొడ్లుంటే వోటిని మేపేదానికి మనిసుండాల... యాడికన్నా ఊరికి పోవాలన్నే వోటితో ఇబ్బందే... దుడ్డు పారేస్తే చాటు టాక్టరు దున్నే స్తాది, సంచుల్లో ఎరువులు తెచ్చుకోని ఏసుకోవచ్చు... సులపాగా అయిపోయేదానికి కష్టపడేదెందుకు? అనుకున్నేరు చానామంది...

ఒగోరి ఇంట్లో గొడ్లు సంతకు పోతా వచ్చినాయి!

మడకలు అటకెక్కినాయి!

ఇబ్బుడు మా వూర్లో నాలుగు టాక్టర్లుండాయి.

అయ్యన్నీ డబ్బుండే మారాజులకు బేంకోల్లు లోన్లకిందిచ్చినారంట!

మా వోని బాగానికి మడి వుండాది కదా... వోటిల్లో పంటలు బెట్టాలంటే కపిల తోలాల. కపిల తోలాలంటే ఎద్దులుండాల, మని షుండాల... మా వోడెం చేసినాడంటే తొలీగా ఆయిలింజను తెచ్చి, మిసను బిగిచ్చినాడు. మా తిక్కు అదే తొలీ మిసనుబాయి. ఇబ్బుటికీ ఆ బాయిలో నీళ్లు లేకపోయినా, దాన్ని మిసను బాయనే అంటారం దురూ. మళ్ల కరెంటొచ్చె. మా వోడు కరెంటు మిసను పెడామనె.

మనం ఎబ్బుడన్నాగానీ నిజం మాట్లాడుకోవాలబ్బా... పక్కనోడు సుకంగా ఉండాడంటే మనగ్గూడా అట్లే ఉండాలని అనిపిస్తాది. అయితే కష్టపడకుండా పంటలు పండించేది సుకమేనా? ఆ రోజుల్లో సుకమనే అనుకున్నేం.

బోర్లేసేదానికి మళ్లినాంక బావులు ఎండిపోటబ్టె.

బావులు ఎండిపోతే మాకు బతుకులెట్ల?

మాకు సేద్యం తప్ప వేరే ఏం పనులు తెలుసు?

సేద్యం చేయాలంటే నీళ్లుండాల కదా?

నీళ్లు కావాలంటే బోర్లేయాల?

బావులు ఎండిపోయినోళ్లందరూ బోర్లేసిరి!

బోర్లేయాలంటే దుడ్డు కావద్దా.

దుడ్డుకోసరం అప్పులు చేసిరి?

మిసన్లకోసరం అప్పులు చేసిరి?

నేనూ అప్పులు చేసినా...

బోర్లేసినా... బోర్ల మీద బోర్లేసినా...

అప్పులు చేసినా... అప్పుల మీద అప్పులు చేసినా...

అయితే, ఒకే ఇది తప్పురా... ఇట్ల అప్పులు చేయద్దండి... బోర్లే యద్దండి అని చెప్పినో ల్లు లేకపాయిరి... అదేడిదాంకా పోయిం దో తెలుసా? ఇబ్బుడు తాగుదామంటే గుక్కె డు నీళ్లు దొరకడం లే. పంచాయతీవాల్లు దినం మార్చి దినం పక్కూరి నుంచి టాక్టర్లో మా వూరికి నీల్లు తోలతాండారు! నీల్లు తోలిందానికి టాక్టరు బాడిగ ఊరో



గొడ్లుంటే వోటిని మేపేదానికి మనిసుండాల... యాడికన్నా ఊరికి పోవాలన్నే వోటితో ఇబ్బందే... దుడ్డు పారేస్తే చాటు టాక్టరు దున్నే స్తాది, సంచుల్లో ఎరువులు తెచ్చుకోని ఏసుకోవచ్చు... సులపాగా అయిపోయేదానికి కష్టపడేదెందుకు? అనుకు న్నేరు చానామంది... ఒగోరి ఇంట్లో గొడ్లు సంతకు పోతా వచ్చినాయి!

మేం గూడా మా గొడ్లను అమ్ముకున్నేం.

మజ్జిగ నీళ్లకోసం రెండావులను మాత్రం పెట్టుకున్నేం.

మా కీనీర్ల బాయిల్లో మోటార్లు పెట్టుకున్నేం.

తొలీగా బాగనే కుశాలగా ఉండె.

మిసనుతో నీళ్లు పైనొచ్చి పడతాంటె చూసేదానికి ఎంతమంది ఎగ బన్నేరో... ఏకోజ్జాము నుంచి తెల్లారి పదిగంటలదాంకా కపిల తొలితే ఎకరా నేల పారేది కష్టంగా ఉండె. మిసనొచ్చినాంక ఆ పనంతా రెండు గంటలే.

పని ఎంత సులువయిందో గదా అనుకున్నేం.

అయితే దానికి నెల నెలా కరెంటు బిల్లొచ్చేది. కట్టుకునేటోళ్లం.

పుట్టి బుద్దెరిగినప్పట్నించీ ఏ పొద్దేగానీ ఎండిపోని బాయి, మిసను పెట్టినాంక సమచ్చరానికంతా ఎండిపాయ. అంటే నీళ్లుంటాయిగానీ, అయ్యి ఒగ పంటకు గూడా వచ్చేటియి గాదు. ఎందుకిట్లా? కపిల తోలినప్పుడు సరిపోయే నీళ్లు ఇప్పుడెందుకు చాలడం లేదు? అంటే మాకప్పుడు తెల్లా... అప్పుడు బక్కెన నీళ్లు కుమ్మరించి పోయాలకు, బక్కెన నీళ్లు ఊరతాన్నేయి. దాంతో ఎంతసేపు కపిల తోలినా బాయి నిండుకు ఉండేది. మిసనొచ్చినాంక అది రాచ్చేసి మాదిర్తో నీళ్లను తోడి గడ్డన ఏస్తాండాది. అంత బిన్నే నీళ్లు ఊరవు కదా?

అబ్బుడే ఇంగోటొచ్చి పడింది మా నెత్తిన... నిజానికి దాన్నబ్బుడు మా అదురుష్టమని అనుకున్నేం. ఎండిపోయిన బావుల్లో గవర్మెంటో ళ్లు ఉచితంగా బోర్లేసినారు. చాలామంది అట్లా బోర్లేసుకున్నేరు. మేం గూడా!

నీళ్లెప్పుడూ పల్లానికే కదా పోతాయి!?

ఆ మాత్రం ఆలోచన మాకు అబ్బుడు లేదు.

ల్లమే తలా ఇంటికింత ఏసుకోని కట్టుకోవాల! ఇంతకంటే అన్నేయం ఇంగోటుంటాదా?

తాగే నీల్లకు గూడా దుడ్డు కట్టాల!

ఇంకొన్ని దినాలు పోతే పీల్చేగాలికి కూడా దుడ్డు కట్టాలేమో!

మా చిన్నప్పుడు పంటలు పండాలంటే పైసాకర్చు లేదంటిని కదా, ఇప్పుడు ఇత్తనం గింజలు కొనుక్కోవాలంటే దుడ్డు కావాల

ఎరువులు కొనుక్కోవాలంటే దుడ్డు కావాల

దుక్కులు చేసుకోవాలంటే దుడ్డు కావాల

నాట్లేసుకోవాలంటే దుడ్డు కావాల

కలుపులు తీసుకోవాలంటే దుడ్డు కావాల

కోతలు కోసుకోవాలంటే దుడ్డు కావాల

కళ్లం కాన్నించి గింజలు ఇంటికి తెచ్చుకోవాలంటే దుడ్డు కావాల!

ఇయ్యన్నీ ఒగ ఎత్తయితే, ఆ పంటకు నీళ్లు పారాలంటే కరెంటుకు నెల నెలా దుడ్డు కట్టాల! పంట పండనీ పండకపోనీ నెల నెలా కరెం టు బిల్లు మాత్తరం ఉంటాది.

ఇంత దుడ్డు యిట్నించీ వస్తాది?

ఇప్పుడు పంటలు పండించేది కూడా యాపారం అయిపోయిండాది! ముందుగా పెట్టుబడి పెడితేనే దిగుబడి. లేకుంటే లేదు. పెట్టుబడి పె ట్టినా దిగుబడి ఉంటాదని నమ్మకం లేదు. ఒగోసారి కరెంటుండదు. యాన్నో వైర్లు కాలిపోతాయి. లేదంటే ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతాది. కరెంటోళ్లు వచ్చి రిపేరు చేసేలకు వారమయితాదో నెలయితాదో... ఈ లోపల పంటలు ఎండిపోతాయి... అంటే దుడ్డు కర్చు బెట్టినా మన చేతల్లో ఏమీ లేదు.

మా చిన్నప్పుడు కీనీరు బాయిల కింద పంటబెడితే చాలు...

తప్పకుండా ఇంట్లోకి గింజలు వచ్చేటియి? ఇబ్బుడా రోజులు పోయినాయి.

ఇదంతా ఒగ ఎత్తయితే ఇంగోటుండాది సోమీ, చెప్పాల్సింది!

ఇబ్బుడు పంట బెట్టాలంటే దుడ్డు అవసరం అన్నేను కదా... మొదుట్నించీ దుడ్డవసరం లేకుండా బతికినోళ్లం కదా... ఎప్పుడన్నా గుడ్డా గుసురూ గావాలంటే, ఏదయినా కార్యాలబ్బుడు మాత్తరమే దుడ్డు అవసరం అయ్యేదన్నే కదా. అట్లా అవసరం వస్తే ఊర్లో ఏ అయ్యో ఒక అయ్య చేబదులు ఇచ్చేవోడు. లేదంటే ధర్మవడ్డీకి ఇచ్చే వోడు. ఒగేళ పీనాసోడుండి చక్రవడ్డీ తీసుకున్నేడనుకో... ఊర్లో వాల్లంతా వోని మొగాన ఊంచేటోళ్లు. అంతో ఇంతో మానం మర్యాదకు బయపడి అంత అన్యాయంగా ఉండేటోళ్లు కాదు.

అయితే, గవర్మెంటు సొసైటీ బేంకులు పెట్టె...!

మోటార్లు కొనుక్కునేదానికి లోన్లు...

యిత్తనం గింజలు కొనుక్కునేదానికి లోన్లు...

ఎరువులు కొనుక్కునేదానికి లోన్లు...

బోర్లేసుకునేదానికి లోన్లు...

అన్నింటికీ లోన్లిచ్చిరి... ముందే చెప్పినా కదాప్పా... సుకమనేది మనిసికి బిన్నే అంటుకుంటాదని.

కపిల వదులుకోని, గొడ్లను అమ్ముకోని, గింజలను దాపెట్టుకోకుండా పోయాలకు... మాకు అన్నీ దుడ్డుతోనే పనాయి కదా... గవర్మెంటు లోన్లిస్తాండాదని తీసుకోవడం మొదులాయ.

పంటలమింద ఇచ్చే లోన్లు... పంటలు పండితే కదా తీర్చేదానికి. పంటలు పండాలంటే మా చేతుల్లోనే లేదు కదా...

ఇబ్బుడు పంటలు పండాలంటే...

ఇత్తనాలు మొలకెత్తాల... అయ్యి మంచి యిత్తనాలో కాదో!

ఎరువులు ఎయ్యాల... అయ్యి మంచి ఎరువులో కాదో!

మాయదారి రోగాలొస్తాయి. వోటికేసే మందులు పని చేస్తాయో చెయ్యవో!

చెట్లు బాగా పెరగతాయి.. వోన కురుస్తాదో కురసదో!

బోరులో నీళ్లు మూడించీలు వస్తాయి... అయ్యి పంటలొచ్చేదాకా వస్తాయో రావో!

పంట బాగా పండుతుంది... రేటుంటదో ఉండదో...!

ఈటిల్లో ఏ ఒగటి ఇబ్బంది పెట్టినా మాకు పెట్టిన పెట్టుబడి కూడా రాదు... ఇంగ సొసైటీ లోనెట్ల తీర్చాల... మేమెట్ల బతకాల...? ఒగటి రెండు పంటలు చేతికి రాకపోయినా మూడో పంట వచ్చేటిగా వుంటాదనుకో... అప్పుడొస్తారు గవర్మెంటోల్లు...

మా సేద్దేల కాడియి మోటార్లు పెరుక్కోని పోతారు...

మోటార్లు కూడా లేవంటే ఇండ్ల తలుపులు పెరుక్కోని పోతారు...

ఇంట్లో సామాన్లు ఎత్తుకోని పోతారు...

తింటోమో పస్తుంటామో..., పరువుగా బతుక్కునేటోల్లం కదా...

పరువు పోకుండా ఉండాలంటే బయట నూటికి ఐదుగ్గాని, పదిగ్గాని వడ్డీకి తెచ్చి సొసైటీ వోల్లకు కట్టాల... ఊర్లో అప్పులు ఇచ్చినోడికి ఒగసారి కాకపోయినా ఒగసారయినా కనికరం ఉండేది. యాట్నుంచో వచ్చి, నెల జీతం తీసుకోని పని చేసేవోడికి మామింద కనికరం ఎందుకుండాది?

ఇట్ల ఎంత అప్పుల పాలయినామో తెలుసా...?

ఈ అప్పులన్నీ మేం పంటలు పెట్టేదానికి చేసినోటియే. అయితే ఈటిల్లో మేం తినిందేమీ లేదు. తినిందెవరో నువ్వే చెప్పు? బాగు పడిందెవరో నువ్వే చెప్పు?

ఇయ్యన్నీ ఒగెత్తయితే... అసలుది ఇంగోటుండాది?

మేం చిన్నప్పుడు సేద్దేనికి మించింది లేదనుకునేటోళ్లం...

పైసా కర్చు లేకుండా రెక్కల కష్టంతో బతికేయచ్చనుకునేటోళ్లం...

ఇప్పుడా రోజులు పోయినాయి...

సేద్దిమంటే జూదమయిపోయింది...

అందుకే మా బిడ్డలకు సేద్దిం వద్దునుకున్నేం. నాలుగచ్చరాలు చదువుకుని ఉజ్జోగం చేసుకుంటా సుకపడాలనకున్నేం.

ఉజ్జోగం రావాలంటే బాగా సదవాల కదా? పట్నంలో ఉజ్జోగం చేస్తా, పల్లెలో సేద్దిం చేపిస్తా ఉండే మా తమ్ముడు..., వోని బిడ్డలను బాగా సదివిపిచ్చినాడు... మా బిడ్డలను గూడా వోనిమాదిర్తో సదివిచ్చాలంటే అయితాదా...? అసలే అప్పుల్లో ఉండా? అయినా సరే, బిడ్డలు బాగుపడాలని అప్పులు చేసి సదివిచ్చినా... అప్పులు మిగిలినాయిగానీ వోళ్లకు ఉజ్జోగాలు రాలా.

చేతిలో బూములున్నే పెట్టుబడి కావాల? పెట్టుబడి కావాలంటే అప్పులు చేయాల? అబ్బుటికే మెడకు అప్పులు బిగుసుకోనుండాయి?

ఇట్లాటబ్బుడు పట్నంలో సదువుకోనొచ్చిన మా పిల్లోల్లు ఏమంటారు? మా పిల్లోల్లే కాదులే, ఎవురి పిల్లోల్లయినా ఉన్నటియి అమ్ముకోని పట్నం బోయి యాపారం చేద్దామంటారు! అంతేకదా...!

వోళ్ల యాపారంలో గట్టెక్కింటే నేనీ సచ్చేదానికి రావాల్సిన పని ఉండేది కాదు... అయితే నాకు తెలీని యిసయాలు... నాకు తెలిసింది సేద్దిం ఒక్కటే... దాని గురించే మాట్లాడతా సోమీ?

మా చేతుల్లోనించీ కపిలబానలు పొయ్యేటిగా చేసిందెవురు?

మా పల్లెల్లోకి టాక్టర్లను తెచ్చిందెవురు?

మాకు మేమే గొడ్లను అమ్ముకునేటిగా చేసిందెవురు?

యిత్తనం గింజలను కొనుక్కునేటిగా చేసిందెవురు?



ఉజ్జోగం రావాలంటే బాగా సదవాల కదా? పట్నంలో ఉజ్జోగం చేస్తా, పల్లెలో సేద్దిం చేపిస్తా ఉండే మా తమ్ముడు..., వోని బిడ్డలను బాగా సదివిపిచ్చినాడు... మా బిడ్డలను గూడా వోనిమాదిర్తో సదివిచ్చాలంటే అయితాదా...? అసలే అప్పుల్లో ఉండా? అయినా సరే, బిడ్డలు బాగుపడాలని అప్పులు చేసి సదివిచ్చినా... అప్పులు మిగిలినాయిగానీ వోళ్లకు ఉజ్జోగాలు రాలా.

ఎరువులు కొనుక్కునేటిగా చేసిందెవురు?

కడాకు నీల్లను గూడా కొనుక్కునేటిగా చేసిందెవురు?

సోమీ... టాక్టర్లను తప్పులు పట్టడం లేదు. సొసైటీ బేంకులను తప్పులు పట్టడం లేదు. కరెంటును తప్పులు పట్టడం లేదు. ఉచితంగా బోర్లేసిన గవర్మెంటును తప్పులు పట్టడం లేదు. అదేదో దేశంలో జనం తక్కవ, జాగా ఎక్కువంట. వోళ్లకు సేద్దిం పనులు కావాలంటే మిషన్లేనంట... బీదా బిక్కి ఉండే మన దేశంలో వోళ్లమాదిర్తో చేయను అయితుందా. ఏ గవుర్మెంటయినా ఇది ఆలోచించిందా? ఇక్కడ ఏదవసరమో అది చేసిందా? నువ్వే చెప్పు...!

సోమీ...

ఇయ్యన్నీ తెలుసుకున్నే, ముసలి మోపన ఇంగ నేనేం జేస్తాను! బియ్యం దరల్లు, కూరగాయల దరలు అగ్గిమాదిర్తో ఉండాయని అల్లాడి పోతాండారు గదా... ఇంగన్నా మా యట్లాటోల్ల గురించి ఆలోచించండి... మేం సావకుండా ఉండేదానికి, మాకు పిడికెడు మెతుకులేయండి. చాలు.